ప్రభాతవార్త
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 25 అక్టోబర్ 2025

## సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు



**రాయచోటి, అక్టోబర్ 24 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్టోబర్ 29న దిగువఅబ్బవరంలో పేదలందరికీ ఇళ్ళు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి శుక్రవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్, లతో కలిసి మంత్రి సోదరుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి దిగువ అబ్బవరం గ్రామాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి హెలిపాడ్, ప్రజావేదిక, లబ్ధిదారుల గృహప్రవేశానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని, అధికారులు అందరికీ తగిన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టే విధంగా పథకం సిద్ధం చేస్తున్నామనివారు స్పష్టం చేశారు.

## అన్నమయ్య జిల్లా ఎస్పీతో జగన్ రాజు భేటీ

**రాజంపేట,అక్టోబర్ 24 ప్రభాతవార్త**



రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్, రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు శుక్రవారం రాయచోటి ఎస్పీ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్ ధీరజ్ కునుబిల్లిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. జిల్లాలో శాంతి భద్రతల గురించి చర్చించారు. రాజంపేట నియోజవర్గంలో పరిస్థితులను ఎస్పీకి వివరించారు.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు... నిండిన బుగ్గ వంక ప్రాజెక్ట్

### అన్నమయ్య జిల్లాలో ఎడతెరిపిలేకుండా వర్షాలు

**రాజంపేట,అక్టోబర్ 23 ప్రభాతవార్త**

బుగ్గ వంక ప్రాజెక్టు నిండింది. ఎగో ప్రాంతంలో కురిసిన వర్షాలతో ప్రాజెక్టుకు 1000 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. దీంతోచింతకొమ్మదిన్నె మండలం బుగ్గ వంక ప్రాజెక్టులోని బుగ్గవంక కుడి కాలువ నుంచి రెడ్డి చెరువుకు, ఎడమ కాలువ నుంచి ఇప్పెంట, నక్కలకుంట, చింతకొమ్మదిన్నె చెరువులకు ఒక గేటు ఎత్తి ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి నీళ్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ బుగ్గవంక కుడి, ఎడమ కాలువల నుంచి రైతుల పొలాలకు మరియు ప్రజల తాగునీటి అవసరాలకు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. సకాలంలో వర్షాలు కురుస్తున్నాయని, అన్ని చోట్ల నీళ్లు సంవృద్ధిగా ప్రవహిస్తున్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి దార్శనిక పాలనలో రైతులకు మంచి జరుగుతుంది అనడానికి ఇది నిదర్శనమన్నారు. అన్నమయ్య జిల్లాలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతూనే ఉన్నాయి. వరుసగా నాలుగు రోజు కూడా భారీ వర్షపాతం నమోదయ్యాయి. కలికిరిలో 75.8, పెద్దమండెం 72.4, చిన్నమండెం 59.6 ,సంబేపల్లి 32.6, పీలేరు 67 ,కలికిరి 75.8 ,కురబలకోట 27.4 ,పెద్ద తిమ్మసముద్రం 53.6, బి. కొత్తకోట 50.8, మదనపల్లె 40.4 ,నిమ్మలపల్లె 63 ,సంబేపల్లి 32.6 ,సుండుపల్లె 38.2 రాయచోటి 12.8 ,లక్కిరెడ్డిపల్లె 21, రామాపురం 37 ,వీరపల్లె 30.6 ,నందలూరు 31.6, పెనగలూరు 69.4, చిట్వేలి 63, రాజంపేట 39.4, పుల్లంపేట 40.4, ఓబులవారిపల్లె 38 ,రైల్వే కోడూరు 21.2 ,కలకడ 15, తంబళ్లపల్లె 38, కలకడ,22.6 , కంభం వారి పల్లె 29.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.



## 16 మంది పంచాయతీ కార్యదర్శులకు డిప్యూటీ ఎంపీడీవోలుగా అడహాక్ ప్రమోషన్లు

**రాజంపేట,అక్టోబర్ 24 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లాలో అర్హత కలిగిన పంచ్ 16 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులకు జడ్పీ మండల పరిషత్తులలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారికి తాత్కాలిక ప్రమోషన్లు కల్పిస్తూ రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు వారికి అన్నమయ్య జిల్లాలో పోస్టింగులు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ నీరజ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి ఏ. రాధమ్మ వివిధ మండలాలకు వారికి పోస్టింగులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నందలూరుకు జి మలయాద్రి, తంబళ్లపల్లె ఎం వెంకటేశ్వర ప్రసాద్ ,కోడూరు ఎస్ హారితమ్మ ,పీలేరు కే ఉగందర్, రామాపురం డి పద్మావతి, పుల్లంపేట సి. శ్రీనివాసులు ,మదనపల్లె టి .భారతి, కేవీ పల్లి మోహన్ రెడ్డి, పెనగలూరు ఆర్వి శ్రీకాంత్ ,పెద్దమండెం విమలాదేవి, రాజంపేట అష్టఫ్ వల్లి, బి.కొత్తకోట వి శ్రీధర్ రెడ్డి, చిన్నమండెం శ్రీధర్ కుమార్ రెడ్డి ,చిట్వేలి నస్రీన్ బేగం, కలకడ ఏ. శ్రీనివాసులు, గాలివీడు పి వెంకటేశ్వర్లు లను నియమించారు.

## రాజంపేట మార్కెట్ యార్డు సమస్యలు పరిష్కరించండి

### కలెక్టర్‌ను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే

**రాజంపేట,అక్టోబర్ 24 ప్రభాతవార్త**



రాజంపేట మార్కెట్ యార్డ్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, పలు సమస్యలు పరిష్కరించాలని నూతనంగా నియమించబడ్డ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు శుక్రవారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ, మార్కెటింగ్ పలు విషయాలపై చర్చించి, రాజంపేట రెవెన్యూ పలు అంశాలపై కలెక్టర్కు వివరించడం జరిగింది. సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించడం సంతోషంగా ఉందన్నారు.

## జలదిగ్బంధంలో అంగన్వాడి కేంద్రం

**పెనగలూరు అక్టోబర్ 24 ప్రభాతవార్త**



పంచాయతీ పరిధిలోని వినాయకనగర్‌లో గల ఇండ్లూరు 3 అంగన్వాడి కేంద్రం జలదిగ్బంధంలో చిక్కుకుంది. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు కురుస్తున్న అతి భారీ వర్షానికి లోతట్టు ప్రాంతంలో ఉన్న బాడుగ ఇంటిలో గల అంగన్వాడి కేంద్రంలోకి భారీగా వర్షపు నీరు చేరింది సుమారు మోకాటలోతు నీరు చేరడం వల్ల అంగన్వాడి కేంద్రం లోని ఆహార సరుకులతో పాటు అన్ని రకాల వస్తువులు బాగా దెబ్బతిన్నాయి. శుక్రవారం ఉదయాన్నే కేంద్రానికి చేరుకున్న కార్యకర్త ప్రసన్న సహాయకురాలు నారాయణమ్మ పరిస్థితిని చూసి తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అంగన్వాడి కేంద్రంలోని సామగ్రి అంతా నీటి పాలు కావడంతో అధికారులకు ఏమి సమాధానం చెప్పుకోవాలి. చిన్నారులకు ఏ విధంగా ఆహార అందించాలన్న ఆందోళనలో మునిగిపోయారు. ఈ విషయాన్ని వెంటనే సూపర్వైజర్ విజయ కుమారి కి తెలిపారు ఇదిలా ఉండగా ఐదు రోజుల క్రిందట వినాయక నగర్ ప్రధాన వీధిలో ఎత్తుగా సిమెంట్ రోడ్డు నిర్మించడంతో రోడ్డుకిరువైపులా డ్రైనేజీ కాలాలు లేకపోవడం వల్ల ఆ నీరంతా అంగన్వాడి కేంద్రంలో చేరుకుంది. వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఎలాగోలా కేంద్రంలోని సరుకులు వస్తువులను కాపాడుకున్న సిబ్బంది అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు కురిసిన అతి భారీ వర్షానికి ఆకస్మాత్తుగా నీరు చేరడం పట్ల సిబ్బంది ఏమి చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది ఇదిలా ఉండగా వినాయక నగర్ 3 అంగన్వాడీ కేంద్రానికి ప్రభుత్వము నుండి 15 లక్షల రూపాయలు నిధులు మంజూరై ఉన్నాయని అధికారులు వెంటనే నూతన భవనం నిర్మించాలని ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బందితోపాటు వినాయక నగర్ వాసులు కోరుతున్నారు.

## ఆక్రమణలపై చర్యలు ఎక్కడ ?



**మైదుకూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో విస్తృతంగా వర్షాలు పడుతుందన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. మరో 34 రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉంది దీంతో విస్తృతంగా వర్షాలు పడుతున్నందున మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో పంట కాలువలు, అలుగు వంకలు, కడ్డీల వంక, బద్వేల్ రోడ్డులో వర్షపు నీరు వెళ్లే కాలువలు పూర్తిగా ఆక్రమణకు గురికావడంతో విస్తారంగా పడుతున్న వర్షానికి నంద్యాల రోడ్డు అనుకుంట, పొట్టి శ్రీరాములు సర్కిల్, కడప రోడ్డు శ్రీకృష్ణదేవరాయలు సర్కిల్ నుండి బస్టాండ్ వరకు అధిక వర్షాలతో రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు ఈ విషయంపై పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్ అధికారులు నామ మాత్రం చర్యలు చేపట్టిన పూర్తిస్థాయిలో నీరు రోడ్డుపై రాకుండా నిలువరించలేకపోయారు. అంతే కాకుండా ఆక్రమణలపై చర్యలు చేపట్టకపోతే వర్షాలు ఇలాగే కొనసాగితే ఏదో ఒక రోజు ఉగ్రరూపం దాల్చక తప్పదు అధికారులు నాయకులు పట్టణ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా చర్యలు చేపట్టకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు స్థానిక ప్రజలు పంచాయతీ నుండి మున్సిపాలిటీ గా మారి అభివృద్ధి వైపు నడిపించాల్సిన నాయకులు అధికారులు చర్యలు చేపట్టకపోవడం అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారు. నియోజవర్గంలో మైదుకూరు పట్టణ పంచాయతీని మున్సిపాలిటీగా మార్చిన నాయకులు అధికారులు ప్రజల అవసరాలకు తగ్గట్టు ప్రణాళికలు లేకపోవడం అభివృద్ధి వైపు ప్రభుత్వ అధికారులు చొరవచోకపోవడం చూస్తుంటే ఇలాగే రోడ్డుపై నీరు ప్రవహిస్తూ ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. ఆక్రమణలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎలాంటి ప్రాణనష్టాలు జరగకుండా చర్యలు చేపడితే కొంతవరకైనా నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు. పట్టణంలో అనేక చోట్ల వర్షపు నీటితో బద్వేల్ రోడ్డు లోని చౌడేశ్వరి నగర్ లో అనేక చోట్ల ఇండ్ల మధ్యలో వర్షపు నీటిని మున్సిపాలిటీ రెవెన్యూ అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

### తుపాను ప్రభావం

## మదనపల్లె డివిజన్‌లో నిండుకుండల్లా చెరువులు



**మదనపల్లె, అక్టోబర్ 24 ప్రభాతవార్త.**

తుపాను ప్రభావం కారణంగా మదనపల్లె డివిజన్‌లోని చెరువులు జలకళను సంతరించుకున్నాయి. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా డివిజన్‌లోని అనేక చెరువులు పూర్తిగా నిండి, అలుగులు పారుతూ చూపరులకు కనువిందు చేస్తున్నాయి. తుఫాను ప్రభావంతో డివిజన్ పరిధిలో అన్ని మండలాల్లో 50 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయింది. పెద్దమండ్యం, పిటిఎం, రామసముద్రం, కలికిరి, కలకడ, కె.వి పల్లి మండలాల్లో వర్షం ఎక్కువగా పడింది. మదనపల్లె డివిజన్ పరిధిలో మొత్తం 2,097 చెరువులు ఉండగా, ప్రస్తుతం వాటిలో అత్యధిక శాతం చెరువులు నిండాయి. డివిజన్ వ్యాప్తంగా నిండిన చెరువుల వివరాలు మండలాల వారీగా ఈ విధంగా ఉన్నాయి:మదనపల్లె రూరల్ 2, నిమ్మనపల్లె 1, రామసముద్రం 15 బి.కొత్తకోట 18, కురబలకోట 16, పెద్దమండ్యం 17, తంబళ్లపల్లె 20, ములకలచెరువు 20, పెద్దతిప్పసముద్రం 13, పీలేరు 58, కలకడ15, కలికిరి 1, గుర్రంకొండ 1, కేవీపల్లె 62, వాల్మీకిపురం ఒక్క చెరువు కూడా నిండలేదు. కేవీపల్లె మండలంలో అత్యధికంగా 62 చెరువులు నిండినట్లు అధికారులు తెలిపారు. ఈ భారీ జలరాశితో వేసవిలో తాగునీరు, సాగునీటి సమస్యలు తీరుతాయని రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### అధికారులు... కుషావతీ నది

## పరిష్కారం ఎప్పుడో చెప్పండి....?



వర్షానికి ఉధృతంగా ప్రవహిస్తున్న కుశావతి నది

**పెద్దమండెం అక్టోబర్ 24 ప్రభాతవార్త**

అధికారులు కుషావతీ నది పరిష్కారం ఎప్పుడో చేస్తారో తెలపాలని స్థానిక ప్రజలు అధికారులను ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు. కొద్దిపాటి వర్షానికి కుశావతి నది ప్రవహిస్తునడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతూ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రోడ్డు మధ్యలో గుంతలు పడి ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మదనపల్లి గాలివీడు రహదారిలో రాత్రి కురిసిన వర్షానికి ప్రవాహం అధికం కావడంతో రాకపోకలు నిలిపేశారు దీంతో ప్రజలు చాలా అవస్థలు పడుతూ ప్రవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పక్క మండలం చిన్న మండలంలోని రోడ్డు రవాణా శాఖ మంత్రి ఉన్నప్పటికీ సమస్యను పట్టించు కొని పరిష్కరించకపోవడం చాలా బాధాకరమంటూ వాపోతున్నారు గతంలో అధిక వర్షాలు పడడంతో ద్విచక్రవాహనాలు జీపులు ఆటోలు మనుషులు పుట్టుకపోయి ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే అప్పటినుంచి ప్రభుత్వాలు మారినా సమస్య పరిష్కరించడం కాలేదని వాపోతున్నారు ఇకనైనా అధికారులు స్పందించి కుషావతి నదిపై బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నారు

## నీటిని వృథా చేయకుండా ప్రణాలికలు చేపట్టాలి

**పులివెందుల అక్టోబర్ 24 ప్రభాతవార్త:**




నీటిని వృథా చేయకుండా అవసరాలను తీర్చుకునేలా ప్రణాలికలు చేపట్టాలి అని తుంగభద్ర ప్రోజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యా వుల కేశవ్ , రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, జలవనరుల శాఖ అధికారుల తో కలిసి సాగునీటి సలహా మండలి సమావేశంలో తుంగభద్ర ప్రోజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమలో త్రాగునీటి అవ సరాలు, రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని సమావేశంలో చర్చించాను. నీటి చౌర్యం, వృథా, అనధికార వాడుకలను అరికట్టడమే కాకుండా, నీటిని పొదుపుగా వాడుతూ ఆరుతడి పంటలను ప్రోత్స హించాలని సూచించారు. ప్రతి చుక్క నీరు ప్రజల ప్రాణాధారం అని దాన్ని సద్వినియోగం చేయడం మనందరి బాధ్యత అని తెలిపారు.

## భారీ వర్షంతో దిగాలు చెందుతున్న రైతాంగం



**రాజుపాలెం, అక్టోబర్ 24, ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా గురువారం రాత్రి ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షంతో పంట పొలాలన్నీ మునక గురై కుంటలను తలపించాయి. వాగులు, వంకలు ఉప్పొంగి ఉధృతంగా ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాలంతో సాగు చేసిన పంటలు మనకకు గురై ఇసుక మేటలకు గురయ్యాయి. ఖరీఫ్ సీజన్లో అధిక వర్షపాతంతో కుదేలైన రైతాంగం, ఎన్నో ఆశలు పెట్టుకున్న రబీ సీజన్ పైన ప్రకృతి కన్ను ఎర్ర జేసింది. మొలక దశలో ఉన్న మినుము పంట దెబ్బ తినడం మళ్లీ సాగు చేయటం జరిగింది. అది మొలిసి మొలవక ముందే ఈ భారీ వర్షం కురవడంతో ఆ పంట దక్కుతుందో లేదో అని దిగాలుతో రైతాంగం ఉండగా, ఈ పాటికి సెనగ పంట సాగు చేసి ఉండవలసి ఉండగా అధిక వర్షాలతో పొలాలన్నీ కలుపు మొక్కలతో బీడు పొలాలుగా మారాయి. వాటిని సాగుకు అణువుగా మార్చుకొనుటకు నానా తండాలు పడుతున్నారు. ప్రతి ఏడాది దసరా పండుగకు శెనగ విత్తనం మొదలయ్యేది. కురుస్తున్న అధిక వర్షాలతో దీపావళి పండుగ దాటిపోతున్న ఇప్పటికీ సెనగ పంట సాగుకు నోచుకోక రైతుల్లో నిరాశ, నిస్పృహత నెలకొన్నది. ఈ ఎడాది కురుస్తున్న అధిక వర్షాలతో వ్యవసాయం కుదేలవుతున్నది. మండల వ్యాప్తంగా ఉన్న నల్ల రేగడి పొలాల్లో మితంగా వాన కురిస్తే రైతుల్లో ఆనందం, అదే వర్షం మితిమీరి అధికంగా కురిస్తే రైతాంగాన్ని దుఃఖంలో ముంచేత్తుతుంది. ఇలాగే ఈ ఏడాది ప్రకృతి రైతును కష్టాల్లో, నష్టాల్లో కి నెట్టుతున్నది అనిపిస్తుంది. రైతుల్లో భయాందోళన మొదలైంది.

## వర్షందాటికి 30 ఎకరాల్లో వరిపంట నష్టం

**పీలేరు అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

గత ఐదు రోజులుగా మండలంలో కురిసిన వర్షాలకు సుమారు 30 ఎకరాల్లో వరిపంటకు నష్టం వాటిల్లినట్లు ఏవో రమాదేవి తెలిపారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అగ్రహారం, బాలంవారిపల్లె, వేపులబైలు, బోడుమల్లువారిపల్లె పంచాయతీల్లో 20 మంది రైతులకు సంబంధించి వరి పంట 30 ఎకరాల్లో నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. పంటనష్టం నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు.



వర్షం వాటికి నేలకొరిగిన వరిపంట

## జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై స్పెషల్ డ్రైవ్

**కడప, అక్టోబరు 24, ప్రభాతవార్త:**




జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని పోలీసు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపే వారిపై పోలీసు అధికారులు కొరఢా ఝుళిపించారు. జిల్లా వ్యాప్తంగా 70 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి 219 ద్విచక్ర వాహనాలను, 21 ఆటోలు, ఒక గూడ్స్ ఆటో సీజ్ చేశారు. 950 మందిపై ఎంవీయాక్ట్ కేసులు నమోదు చేసి రూ.2,44,950 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పలు కూడళ్లలో వాహనాలు తనిఖీని పరిశీలించి అనంతరం మీడియాతో మాట్లాడారు. మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, రికార్డులు లేని వాహనాలు, కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్లను కాకుండా ఇతర సైలెన్సర్లను వాడడం, అనధికారికంగా సైరన్లను వాడే వారిపై వివిధ శాఖల పేరుతో నకిలీ నెంబరు ప్లేట్లు కలిగిన వారిపై డ్రంకన్ డ్రైవింగ్, రోడ్లపై అడ్డ దిడ్డంగా పార్కింగ్ చేసే వారిపై ఓవర్ లోడింగ్, అతి వేగంగా నడిపే వాహనాలపై జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా ఉండడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. రోడ్డుపై వాహనాలు క్రమవిక్షణతో నడపాలని తెలిపారు. 2024లో 296 మంది రోడ్డు ప్రమాదాల వల్ల మరణించారని ఈ ఏడాది ఇప్పటి వరకు 276 మంది మరణించడం జరిగిందని రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## వరి పంటపై అడవి పందుల దాడి

**సుండుపల్లె,అక్టోబర్ 24,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని మాచిరెడ్డిగారి పల్లి గ్రామ పంచాయతీలోని కటారుముడుకు,అయ్యల వారిపల్లిలో రైతుల వరి పంటలపై అడవి పందులు దాడి చేశాయి. అడవి పందులు దాడి చేసిన పంటలను వ్యవసాయ శాఖ సిబ్బంది రాధమ్మ శుక్రవారం పరిశీలించారు. గురువారం రాత్రి కటారు ముడుకు చెందిన నరసప్ప నాయుడు,మద్దిలేటి నాయుడు అయ్యల వారి పల్లికి చెందిన సుబ్బరాములతో పాటు మరికొంతమంది రైతుల వరి పంటలపై అడవి పందులు దాడి చేసి నష్టపరిచాయని వారు తెలిపారు. మరో 20 రోజుల్లో కోతకు వచ్చే పంటలపై అడవిపందులు దాడి చేసి నష్టపరిచాయని నష్టపరిహారం అందించాలని రైతులు కోరారు. నష్ట పరిహారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని సంబంధిత అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ వైద్యశాలల పరిరక్షణకు కోటి గళాలు

**చిన్నమండెం అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

ప్రభుత్వ వైద్యశాలల పరిరక్షణకు కోటి మంది గళమెత్తనున్నారని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. చిన్నమండెం మండలం లోని మల్లూరు, కొత్తపల్లె,వండాడి గ్రామాల ప్రజలు ,వైఎస్ఆర్ సిపి కార్య కర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్ర మంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి దేవనాథరెడ్డి,మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి తదితర నాయకులతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. రచ్చబండ కోటి సంతకాల సేకరణ కరపత్రాలను విడుదల చేసి సంతకాలు చేయించారు. ము ఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, ఆరోగ్యశ్రీ తదితర రంగాలను ప్రైవేట్ పరం చేయడానికి కుట్రలు పన్నుతున్నారన్నారు. ఈ ప్రభుత్వ తీరును ప్రశ్నించేందుకు, ప్రజల నిబద్ధతను నిరూపించేందుకు, కోటి మంది సంతకాల రూపంలో అభిప్రాయాన్ని గవర్నర్‌కు అందజేస్తా మన్నా రు. ప్రజలే నిజమైన తీర్పరిగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ సీపీ నాయకులు బాబురెడ్డి, విశ్రాంత డిప్యూటీ తహసీల్దార్ తిమ్మా రెడ్డి, మండల జెసి యస్ కన్వీనర్ చుక్క అంజప్ప, సర్పంచులు లక్ష్మి రెడ్డి, ముసల్ రెడ్డి, ఎంపీటీసీ శ్యామ్ చంద్ర, మాజీ ఎంపీటీసీ రమణ, మాజీ సర్పం



చులు చక్రపాణి రెడ్డి,అమ్మాజీ వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రా రెడ్డి, భూం సాని దేవేంద్ర రెడ్డి, పెద్ద రెడ్డెప్ప రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, గురునాథ్, శ్రీరాములు, చిన్న రెడ్డి,వెంకటేశ్వర్లు(వెంకీ), జయ, కిరణ్,సుధాకర్, రమణయ్య, మహేం ద్ర, బాబు,చంద్ర శేఖర్ రెడ్డి (చందు)నాగార్జున రెడ్డి, ధనుష్ రెడ్డి, రమణ రెడ్డి, బాబు రెడ్డి, నరేష్ నాయుడు, రమేష్ ఆంజనేయులు, చిన్న,గఫార్,చోట బ చ్చ, పెద్ద బయ రెడ్డి, రమేష్ రెడ్డి, కుమార్, నాగిరెడ్డి, రమణ, శ్రీనివాసులు రెడ్డి, శంకర్ రెడ్డి, శివా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు



**సిద్ధవటం అక్టోబర్ 24 ప్రభాతవార్త**

ప్రమాదాలు అరికట్టేందుకు అధికారులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వి ద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని పోలీస్ పటాలయం నందు చదువుతున్న విద్యార్థులు శుక్రవారం భాకరాపేట, సిద్ధవటం ప్రధాని రహదారి వద్ద వాహనాల రాకపోకలు అతివేగంగా వస్తున్నాయని ప్రమాదాల నియంత్రణ కొరకై స్పీటు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కృష్ణ మా ట్లాడుతూ పోలీస్ పటాలయం గెట్, 1 వద్ద నుండి పల్లె ప్రాంతాల నుండి బ స్సు లలో వచ్చిన విద్యార్థులు బెటాలియన్ లోని పాఠశాలలకు వెళ్తూ ఉంటారని అతివేగంగా వాహనాలు రాకపోకల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని నియంత్రణ కొరకై అధికారులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.

## గందరగోళంగా సంస్థాగత ఎన్నికల అభిప్రాయ సేకరణ

**పెనగలూరు అక్టోబర్ 24 ప్రభాతవార్త**

మండల సంస్థాగత ఎన్నికల అభిప్రాయ సేకరణ గురువారం రాత్రి కంబా లకుంట సమీపానగల కళ్యాణ మండపంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో గందరగోళం నడుమ జరిగింది. మండలం నలుమూలల నుండి 16 పంచాయితీలలో టిడిపి క్యాడర్ పెనగలూరుకు చేరుకున్నారు. ఎన్నికల పరిశీలకులు రాజా నాయుడు హేమాంబరధరరావు కృష్ణ కిషోర్ శ్రీనాథ్ రెడ్డి సమా వేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తాము వెన్నంటి ఉన్నామని గత ప్రభుత్వంలో ఎన్నో అవమానాలు ఒడిదుడుకులు కష్టాలు ఎ దుర్కొన్నామని తమ కష్టాన్ని గుర్తించాలని కోరారు. పార్టీ కార్యకర్తల మనోభా వాలు తెలుసుకొని పైకి పంపే వారమే కానీ తాము ఎవరిని ఎన్నిక చేసేది లేదన్నారు. అనంతరం ఎస్ఐ సమావేశ హాలులో ఉన్న వారందరినీ బయ టకు పంపించి పంచాయితీల వారీగా లోనికి పంపించి అభిప్రాయ సేకరణ సా ఫీగా జరిగే విధంగా చర్యలు చేపట్టారు.

## అరుణాచలంకి ప్రత్యేక సర్వీసులు

**పులివెందుల,అక్టోబర్ 24, ప్రభాతవార్త :**



కార్తీకమాసం పురస్కరించుకొని పులివెందుల డిపో నుంచి అరుణాచలం క్షేత్రగిరి ప్రదక్షణకు ప్రత్యేక బ స్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఏ. ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం పులి వెందుల బస్ స్టాండ్ లోని తన కార్యాలయం నుంచి మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అక్టోబర్ 26వ తేదీన, నవంబర్ నెల 02 మరియు 09 న మరియు 16 తేదీలలో పులివెందుల నుండి ఉద యం 07:00 గంటలకు అరుణాచలం క్షేత్రానికి బస్సు బయలుదేరుతుందని డిఎం తెలిపారు. నవంబర్ 4వ తేదీ కార్తీక పౌర్ణమి రోజున ఉదయం 07:00 గంటలకు పులివెందుల డిపో నుండి ప్రత్యేక బస్సు అరుణాచల క్షేత్రానికి నడుపుతున్నట్లు వివరించారు. పులివెందుల నుండి అరుణాచల క్షేత్రానికి సూ పర్ లగ్జరీ బస్సుకు రానుపోను చార్జీ 1200/ రూపాయలుగా నిర్ణయించి నట్లు తెలిపారు.అలాగే కార్తీక మాసంలో ప్రతి సోమవారం అనగా అక్టోబర్ నెలలో 26వ తేదీ నవంబర్ నెలలో 02న 09న మరియు16వ తారీకు లలో ఉద యం 6:30 గంటలకు శ్రీశైలానికి ఒక స్పెషల్ సర్వీస్ అల్ట్రా డీలక్స్ బస్ సర్వీ స్ నడుపు తున్నాము అని రాను పోను చార్జీ 1280/ రూపాయలు. కావున ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘోర బస్సు ప్రమాదంపై దిగ్భ్రాంతి

**సిద్ధవటం అక్టోబర్ 24 ప్రభాతవార్త :**



రాయలసీమలోని కర్నూలు శివారు చిన్నటే కూరు వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్నం జరగ డం దురదృష్టకరమని ఏపీ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య తెలిపారు. మండలంలోని పాలకొండ్రా యిని పల్లె గ్రామంలోని తన నివాసంలో శుక్రవా రం ఆయన మాట్లాడుతూ కర్నూలు నందు బస్సు ప్రమాదం జరగడం దురదృష్టకరమని బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు 19మంది మృతి పట్ల నన్ను కలచి వేసిందని ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ట్రావెల్స్ యాజమాన్యం గట్టి చర్యలు తీసు కోవాలని ఆయన తెలిపారు.

## పారిశుద్ధం పనులపై దృష్టి సారించండి.



**తంబళ్లపల్లె అక్టోబర్ 24 ప్రభాతవార్త ః**

మండల కేంద్రంలో పారిశుద్ధ్య పనులు తోపాటు తాగునీటి సరఫరా, వీది లైట్లు, తదితర అంశాలపై దృష్టి సారించాలని ఎంపీడిఓ పట్నాయక్ సూచిం చారు. శుక్రవారం ఆయన డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వర్ రెడ్డి, కార్యదర్శి శ్రీని వాసరావు లతో కలసి ఆర్.టి.సీ బస్టాండ్, కాలనీ,మశీదువీధి, కృష్ణానగర్, విశ్వనాథ వీధి, వెంకటేశ్వర వీధిలలో పర్యటించి అక్కడ మురికినీటి కాలువలు నిర్మాణం, మురికినీటి కాలువలపై మూతలు వేయడం ఇంకా పలు సమస్య లను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కార్యదర్శికి సూ చించారు. పంచాయతీ పద్మావతి, భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

## జూదరుల పై కేసు నమోదు

**ముద్దనూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త:**

మండలంలోని ఒంటిగారిపల్లె గ్రామ సమీపంలో కంప చెట్లలో శుక్రవారం నాడు జూదమాడుతున్న పోలీసులకు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 3660 నగదు మరియు 52 పేక ముక్కలు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై సంతకాల సేకరణ



సంతకాల సేకరణ చేస్తున్న దృశ్యం

**మదనపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ సీయం వైయస్ జగ న్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఉద్యమించి అడ్డుకుంటామని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె మండలం, వలస పల్లిలో నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కోసం రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ మ్మద్ మాట్లాడుతూ పేద వర్గాల విద్యార్థులకు వైద్య విద్య నాణ్యతగా అందా లని భావించి రూ. 8,480 కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజీల నిర్మా ణాన్ని గత వైసిపి ప్రభుత్వంలో అప్పటి సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రారంభిం చారని వివరించారు. పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకి మెడికల్ చదువులు అందని ద్రాక్షగా మారనున్నదని, ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా చంద్రబాబునాయుడు, లోకేష్ లక్ష కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తుల్ని, భూముల్ని తమ బినామీలకి కట్టబెట్టారని విమర్శలు చేశారు. జ గన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ ద్వారా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. మెడికల్ కాలేజీలను యధాతథం గా కొనసాగించేంత వరకు ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని కూటమి ప్రభు త్వ మెడలు వంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ని యోజకవర్గ పరిశీలకురాలు నూతన కాలువ అనీషా రెడ్డి, సీనియర్ నాయ కులు శ్రీనాథ్‌రెడ్డి, వీఎస్.రెడ్డి, వలసపల్లి ఇంచార్జ్ నాగరాజరెడ్డి, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు జన్నే రాజేంద్రనాయుడు, వైఎస్ఆర్సిపి యువ నా యకులు ఇర్ఫాన్, మాజీ మిలిటరీ చిప్పిలి మల్లికార్జున్ రెడ్డి పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ

**రామసముద్రం అక్టోబర్ 24ప్రభాతవార్త**




మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ ను శుక్రవారం డిఎస్పీ ఎస్. మహేంద్ర ఆకస్మి కంగా తనిఖీ చేశారు . మండల పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన డిఎస్పీ, సీఐలకు ఎస్సై డి రమేష్ బాబు పోలీస్ సిబ్బంది సెల్యూట్ చేసి స్వాగతం ప లికారు. డిఎస్పీ రికార్డులను పరిశీలించి పలు కేసుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. డిఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యాక్రమాలకు పాల్పడినా, రౌడీ యుజం, అక్రమ మద్యం, గంజాయి ప్రోత్సహించిన ఉపేక్షించేది లేదని హె చ్చరించారు. ఈ తనిఖీల్లో సీఐ సత్యనారాయణ తో పాటు ఎస్సై రమేష్ బా బు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్సై డి. రమేష్ బాబు డిఎస్పీ ఎస్ మహేం ద్ర కు వివరణ తెలియజేశారు. ప్రతిరోజు మా సిబ్బంది తో కలిసి కర్ణాటక భా ర్డర్ లో తనిఖీ నిర్వహించడం, పలు గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మమేకమై గ్రా మ ప్రజలు ఎలాంటి గొడవలు పెట్టుకోరాదని వారికి సలహాలు ఇస్తున్నామని డిఎస్పీకి తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ మహేందర్, సీఐ సత్యనారా యణ, ఎస్సై డి. రమేష్ బాబు, పోలీస్ సిబ్బంది, సచివాలయం మహిళా పో లీస్ లు పాల్గొన్నారు.

## సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి

**తంబళ్లపల్లె అక్టోబర్ 24 ప్రభాతవార్త ః**

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో పలుచోట్ల నీటి ప్రవాహాలు పొంగి పొర్లుతున్నాయి. ఈ ప్రవాహాల వద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడం విచారకరం. పెద్దేరు ప్రాజెక్ట్ తో పాటు చిన్నేరు ప్రాజెక్ట్ పరిధి లోని వేపలపల్లి రహదారి, శివాలయం రహదారి, కొటాల ఏటి గట్టు, చౌడసముద్రం సమీపంలోని పెద్దేరు ప్రవాహం, ఇంకా పలు గ్రామాలకు సమీ పంలోని చెరువులు , కుంటలు వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉం ది. గతంలో వేపల్లెపల్లి వద్ద ఓ చిన్నారి నీట మునిగాడు. అదేవిధంగా పెద్దేరు మొరవ నీటిలో చిన్నారులు మృతిచెందగా చౌడ సముద్రం ఏరు వద్ద పలు మార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. నీటి ప్రవాహాలతో అటువైపున ఉన్న గ్రామాల ప్రజలకు పాలు, మంచినీరు, నిత్యవసరాలకు ఇబ్బందులు ఏర్పడు తున్నాయని సర్పంచ్ లు మోలాలి, సహదేవ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, చెంద్రా యుడు విలేకరులకు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నీటి ప్రవాహాలు వద్ద సూచిక బోర్డులు, రహదారుల మరమ్మతులు చేయాల్సి ఉంది.

## 26న గిరిజన ప్రజా చైతన్య యాత్ర

**మదనపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త**



స్వతంత్రం వచ్చి నేటికీ 78 సంవత్సరాలు కావస్తున్న కూడు గూడు లేక గిరిజనులు నానా అ వస్థలు పడుతున్నారని, రాష్ట్రం లోని మైదాన ప్రాంత గిరిజ నులకు రాజకీయ రిజర్వేషన్ క ల్పించి, గిరిజన హక్కుల పరి రక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు కృషి చేయాలని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎస్టీ కమిషన్ స భ్యులు వడిత్యా శంకర్ నాయక్ తెలిపారు..శుక్రవారం మదనపల్లి ప్రెస్ క్లబ్లో గిరిజన ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు లేక సంక్షేమ పలాలకు దూరం అవుతున్నారన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఎస్టీ జాబితా లోకి ఇతర కులాలను చేర్చే ప్రతిపాదనను తీసుకోరాటం చాలా బాధాకరంగా ఉందన్నారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘీభావం తెలిపి ప్ర జా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వడి త్యా శంకర్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సంఘం అన్నమయ్యజిల్లా నా యకులు నాగూ నాయక్, కృష్ణ గోపాల్ నాయక్, చిన్ని నాయక్, గిరిజన ప్రజా సమాఖ్య నాయకులు మూడే ప్రసాద్ నాయక్, సోమశేఖర్ నాయక్, నాగే నా యక్, సురేంద్ర నాయక్, లక్ష్మా నాయక్, మంగే నాయక్, నరసింహ నాయక్, హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మదనపల్లిలో హోటల్స్ తనిఖీ

**మదనపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త**

శుక్రవారం పట్టణములో ఉన్న హోటళ్ళ తనిఖీలో ఫుడ్‌సేఫ్టీ ఇన్స్‌పెక్టర్ కె. ప్రవీణ్ కుమార్ మునిసిపల్ శానిటరి ఇన్స్‌పెక్టర్ వెంకటసుబ్బయ్యలు పాలొ న్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ హోటళ్లలో నాణ్యంగా భోజనా లు లేకపోతే చట్టపరమైన చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు.

## పారిశుధ్య పనుల పరిశీలన

**రామసముద్రం అక్టోబర్ 24 ప్రభాతవార్త**



మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీ తిరుమలరెడ్డి పల్లె గ్రామంలో డోర్ టు డోర్ యార్బేజ్ కలెక్షన్ గ్రీన్ అంబాసి డర్ ద్వారా చేయించడం జరి గింది. గ్రామంలో పారిశుద్ధ ప నులు పరిశీలించి పారిశుద్ధ పను లు చేపట్టాలని పంచాయతీ కా ర్యదర్శి తగు చర్యలు తీసుకోవా ల్సిందిగా తెలియజేయడమైనది. గ్రామ పంచాయతీలో ఉన్న మంచినీటి నీటి ట్యాంకును పరిశీలించి అక్కడ పరి సరాలను శుభ్రంగా గ్రీన్ అంబాసిల ద్వారా చేయించి బ్లీచింగ్ పౌడర్ ను చెల్లిం చారు. ట్యాంక్ కింద నీటి నిలువ లేకుండా మట్టిని తోలించి శుభ్రంగా ఉంచా లని పంచాయతీ కార్యదర్శికు తెలియజేశారు. అలాగే పెద్దకురప్పల్లె అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడీ సిబ్బంది తో ఆయన మాట్లాడుతూ పిల్ల లకు పౌష్టిక ఆహారం సమయానికి అందిస్తున్నారా అని అడిగారు. మహిళల ఆ రోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీల కోసం పోష కహార పంపిణీ వంటి సేవలు కూడ సక్రమంగా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ప్యూటీ ఎంపిడిఓ గఫూర్,సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్, సిఆర్‌పి, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## మొక్కల నాటే కార్యక్రమం




**గాలివీడు, అక్టోబర్ 24(ప్రభాతవార్త):**

మండలంలోని తలముడిపి గ్రామ పంచాయతీలో శుక్రవారం ప్రపంచ వాతా వరణ దినోత్సవం సందర్భంగా రెడ్స్ మరియు సేఫ్టీ సంస్థల ఆధ్వర్యంలో మొ క్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు గండికోట బ యారెడ్డి తన పొలంలో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో 1,034 మొక్కలను నిమ్మ, మహాగని, ఎర్రచందనం, కొబ్బరి నాటించారు. అదే విధంగా రైతులు పద్మావతి, రవీంద్రరెడ్డిలను సన్మానించారు. ఈ సందర్భంగా నాణ్యమైన మొ క్కలను ఉచితంగా అందించిన రెడ్స్ మరియు సేఫ్టీ సంస్థలకు బయారెడ్డి ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామపెద్దలు, రెడ్స్ సంస్థకు చెందిన ఎఫ్‌సీ భారతమ్మలు పాల్గొన్నారు.

## గైర్హాజరు రిజిస్టర్లు నిర్వహించాలి



**లక్కిరెడ్డిపల్లి: అక్టోబర్ 24, ప్రభాతవార్త**

పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థుల కోసం ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని స మగ్ర శిక్ష ఆల్టర్నేటర్ స్కూల్ కోఆర్డినేటర్ వెంకట్రామయ్య పేర్కొన్నారు శుక్రవా రం లక్కిరెడ్డిపల్లిలోని బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు రాకుండా బడి బయట ఉన్న పిల్లల ను గుర్తించి బడిలో చేర్పించాలన్నారు. దీర్ఘకాలంగా పాఠశాలకు గైర్హాజరైన సక్రమంగా పాఠశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి పాఠశాలకు వచ్చినట్టు చూడాలన్నారు. సీఆర్పీలు కూడా ప్రత్యేక తీసుకొని పల్లెలకు వెళ్లి బ డికి వెళ్ళకుండా పనులకు వెళ్లే పిల్లలు గుర్తించి వారిని బడిలో చేర్పించాలన్నారు విద్యార్థి బడికి ఎందుకు రాలేదు అన్న విషయము స్పష్టంగా నమోదు చేయాల న్నారు. ఆ కారణాన్ని అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రతి విద్యార్థి గైర్హా జరు కారణాన్ని స్పష్టంగా నమోదు చేయాలి. విద్యార్థి తల్లిదండ్రులు కూడా పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠశాలకు పంపించాలన్నారు ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి చెక్రే నాయక్ ప్రధానోపాధ్యాయురాలు, సిఆ ర్పీ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆదిపరా శ్రీ గురుదేవుల వారు రాక

**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త**

లక్కిరెడ్డిపల్లి శ్రీశ్రీశ్రీ మతాంగ పీఠంకు శనివారం శ్రీశ్రీశ్రీ ఆదిపరా శ్రీ గురుదే వులు శ్రీ శ్రీ అబ్రాతయ క్షేత్ర పీఠాధిపతి మాతంగ పీఠమునకు విచ్చేయుచు న్నారని ఆలయ పీఠాధిపతి రవీంద్ర స్వామీజీ తెలిపారు కావున భక్తులు మా తంగ పీఠమును చేరుకొని స్వాములవారు ప్రసంగాలను స్వామివారి దర్శించు కోవాలని ఆయన తెలిపారు.

## డ్రైవర్ సమయస్ఫూర్తితో తప్పిన ప్రమాదం

**తంబళ్లపల్లె అక్టోబర్ 24 ప్రభాతవార్త ః**

మండల కేంద్రంలో ఓ ఇసుక టిప్పర్ ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభాన్ని ఢీకొనగా డ్రైవర్ సమయస్ఫూర్తితో పెను ప్రమాదం తప్పింది. ఉదయం ఓ ఇ సుక టిప్పర్ ప్రధాన రహదారి నుండి మళ్ళిస్తుండగా పక్కనే గల విద్యుత్ స్తం భం పైకి ఒరిగి పోతుండగా డ్రైవర్ ఆపేయడంతో విద్యుత్ స్తంభం విరిగి నిలి చిపోయింది. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్లు భాస్కర్, నాగరాజు, లైన్మెన్లు శంకర, అప్పి రెడ్డి లు హుటాహుటిన లారీని పక్కకు జ రిపి విద్యుత్ స్తంభం స్థానే కొత్త స్తంభం ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా పనులు పూర్తి చేశారు.

## ప్రైవేట్ బస్సు ప్రమాదంపై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి

**పీలేరు అక్టోబర్ 24 ప్రభాతవార్త:**



కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో బస్సు దగ్ధమై పలువురు ప్రయాణికులు మరణించడం బాధాకరమని, తెలు గుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు ని యోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాదు నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మం టలు చెలరేగి ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుల కు టుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృ తుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల ఆదు కుంటుందని అన్నారు. ప్ర మాద ఘటనపై ప్రభుత్వం అన్ని సహాయక చర్యలు చేపడుతున్నట్లు అన్నారు. గాయపడిన క్షతగాత్రులకు అత్యవసర చికిత్స అందిస్తున్నారని, వారు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నామన్నారు.

## భారీ వర్షం గ్రామాల్లో పర్యటించిన అధికారులు

**రాజుపాలెం, అక్టోబర్ 24, ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా గురువారం రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వ ర్షం. ఉప్పొంగిన వాగులు, వంకలు. కుంటలను తలపించిన పంట పొలాలు. లోతట్టు ప్రాంతాలలో పంటలు మునకు గురైనాయి. శుక్రవారం మండల రెవె న్యూ అధికారి మనోహర్ రెడ్డి, ఎంపీడీవో రామనాథరెడ్డి, ఈవోపీఆర్డి షాకీర్ అలీ ఖాన్ మండలం పరిధిలోని గ్రామాలలో పర్యటించి ఉప్పొంగిన వాగులు, వంకలు వర్షంతో ప్రజల నష్ట కష్టాలను, రహదారులలో రాకపోకల అవస్థలను పరిశీలించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రధాన రహదారులలోని వాగులు, వంకల వరద ఉధృతి పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేశారు. భారీ వర్షంతో ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలు, రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హుస్సేన్ రెడ్డి, విఆర్ఓ అశోక్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## హెచ్ఎస్ఎస్ పనిముట్లు మంజూరు

**మదనపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త**

ప్రభుత్వం చేనేత, జౌళి మంత్రిత్వ శాఖ 2023 24 సంవత్సరముగాను 04 స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పథకాలను మదనపల్లి నియో జకవర్గంలోని కోళ్ల బైలు, రాజానగర్ ,నీరుగుట్ట వారిపల్లి ,రూరల్ ప్రాంతాలకు మంజూరు చేయడం జరిగిందని, జిల్లా చేనేత శాఖ అధికారి పవన్ కుమార్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద చేనేత లబ్ధిదారుల నుండి వా రు కోరిన పరికరముల లో మొత్తం విలువలో 10!! మొత్తాన్ని వారి వాటా కిం ద చెల్లించాలి మిగిలిన 90 శాతం మొత్తాని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలి పారు. అర్హులైన 30 మంది చేనేత కార్మికులకు 30 వర్క్ షెడ్డులను మంజూరు చేయడం జరిగిందని ఒక్కొక్క వర్క్ షెడ్డు కు రూ.1,20,000,00 మంజూరు చేయడం జరుగుతుందిని ఈ మొత్తం నిధులను కూడా కేంద్ర ప్రభుత్వ వాటా నుండి చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. చేనేత మగ్గాలు ఇతర మగ్గం పరికరాలను పంపిణీ చేయుటకు మదనపల్లి శాసనసభ్యులు ఎమ్.షాజహాన్ భాష ఆధ్వర్యంలో25తేదీ ఉదయం 11:00 కు మదనపల్లి లోని మారుతీ నగర్ నందు గల శ్రీ ఆంజనేయ స్వామి గుడి వెనక ఉన్న శ్రీనివాస కళ్యాణ మండపం నందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు.

## వైవియు యూనిట్ 5 స్పెషల్ క్యాంపు




**కడప కార్పొరేషన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:**

యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రం పతాడు పంచాయతీ ఎగువపల్లిలో వారం రోజులపాటు శిబిరం నిర్వహించారు. వై వి యు ఎన్ ఎస్ ఎస్ వాలెంటీర్ల, యూనిట్ 5 ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీ సర్ ప్రొఫెసర్ ఎం.అనిత ఆధ్వర్యంలో ఎగువపల్లె ఉన్నత పాఠశాలలో తొలి రోజు స్వచ్ఛ భారత కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల పరిసరాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ సందర్భంగా ఆచార్య అనిత మాట్లాడు తూ వారం రోజుల కార్యక్రమంలో ప్లాస్టిక్ రహిత సమాజం, చెట్ల పెంపకం, ఓటర్ల అవగాహన, బేటీ బచావో బేటీ పఢావో న్యూట్రిషన్ ప్రోగ్రాం ,సమగ్ర శిశు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. పాఠశాల వెలుపల కూడా స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టమన్నారు. కార్యక్రమంలో రంపతాడు పంచాయితీ సర్పంచి సంజీవ రాయుడు, విండ్ ఇంజినీర్ దాసరి వెంకటసుబ్బ య్య, ఉపాధ్యాయులు కందుల వెంకటసుబ్బారెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్. వెంకట రామిరెడ్డి, అకడమిక్ కన్సల్టెంట్స్ డా. రవి, డా. ఆజనీ వైవీయూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వైవీయూ ఎకనామిక్స్, బయో కెమిస్ట్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన



వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్య బృందం

**పీలేరు అక్టోబర్ 24 ప్రభాతవార్త:**

నేల గడ్డిలోని క్రిములతో వచ్చే స్క్రబ్ టైపస్ వ్యాధిపై అందరిలో అవగాహన అవసరమని డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య తెలిపారు. శుక్రవారం పీలేరు మో డల్ కాలనీలో ఉచిత వైద్యశిబిర నిర్వహణలో భాగంగా సీజనల్ వ్యాధుల ని యంత్రణపై అవగాహన కల్పించారు. తీవ్ర తల నొప్పితో కూడిన జ్వరం, శరీ రంపై దద్దుర్లు, కండ్ల కళక లక్షణాలతో మొదలయ్యే "స్క్రబ్ టైపస్" వ్యాధి రికె ట్సియా అనే బాక్టీరియా కలిగి ఉన్న మైట్స్ యొక్క లార్వా కుట్టిన 10 రోజుల్లో వ్యక్తికి ఈ వ్యాధి వస్తుందన్నారు. ఓ వ్యక్తి నుండి మరో వ్యక్తికి రాదని, రక్త పరీక్షల ద్వారానే కనుగొనే ఈ వ్యాధి ప్రాణాంతకమే లేని ఈ వ్యాధికి వ్యాక్సి న్లు లేవన్నారు. వ్యాధి నివారణ చర్యల్లో భాగంగా ఎలుకలు, చుంచు, చిట్టి ఎలు కలు పందికొక్కులు నిర్మూలించాలని, ఇవి సంచరించే ప్రాంతాల్లోని గడ్డిపై ని ద్రించడం, కూర్చోవడం చేయరాదని తెలియజేశారు. ఇండ్ల పరిసరాల్లోని పచ్చ గడ్డిపై గామాక్సిన్, మలాథియన్ లాంటివి పిచ్చికారి చేయాలని, వ్యాధులపై ఆయన అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంలో ఏఎన్ఎం, సిబ్బందిచే 12 మందికి చిరువ్యాధులకు చికిత్స చేసి మందులు పంపిణి చేశారు. కార్యక్ర మంలో కావాలిపల్లి సచివాలయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రితేష్ రెడ్డి చొరవతో కాలువలో ప్రవహించిన నీరు

**బద్వేల్, అక్టోబర్ 24 , ప్రభాతవార్త**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మిద్దెలపాలెంలో ఈమధ్య వచ్చిన భా రీ వర్షాలకు శుక్రవారం ఆనకట్ట నిం డడం జరిగింది. అక్కడున్నటువంటి ఇండ్లు లోకి నీరు రావడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని తె లుగుదేశం పార్టీ యువనేత రితిష్ రె డ్డి దృష్టికి ప్రజలు తీసుకురావడం జ రిగింది. ఎందుకు స్పందించిన ఆయ న ఆ కాలువలలో ఉన్నటువంటి అ డ్డంకులు తొలగించి, కాలువ వెంబడి వెళ్లేటట్టు క్లియర్ చేయడం జరిగింది.

## ఓటరు కేంద్రాల క్రమబద్ధీకరణపై సమీక్ష సమావేశం




**బద్వేల్, అక్టోబర్ 24 , ప్రభాతవార్త**

బద్వేలు నియోజకవర్గంలో ఉన్న ఓటర్ కేంద్రాల సమీకరణ గురించి శుక్ర వారం వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రతినిధులతో శుక్రవారం ఆర్డీవో కా ర్యాలయంలో ఆర్డీవో చంద్రమోహన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో ఓటరు కేంద్రాల క్రమబద్ధీకర ణపై. చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేలు, గోపవరం తహసిల్దా ర్లు ఉదయభాస్కర్‌రాజు, త్రిభువన్‌రెడ్డి, ఎలక్షన్ డిప్యూటి తహశీల్దారు లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాలు తనిఖీ

**పెండ్లిమర్రి, అక్టోబరు 24, ప్రభాతవార్త:**

మండలంలోని నందిమండలంలోని నందిమండల గ్రామ సమీపంలో శుక్ర వారం ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ చల్లని దొర ప్రతి ఒక్క నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు ధరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని వాహనాలకు సరైన పత్రాలు దగ్గ ర ఉంచుకోవాలని లైసెన్సు కలిగి ఉండాలన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. రాత్రి సమయంలో వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



# పిపిపి విధానంతోనే మెరుగైన వైద్య సౌకర్యాలు

**మదనపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం పిపిపి విధానంలో మెడికల్ కళాశాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందని, ఈ విధానంపై ప్రతిపక్ష వైఎస్సార్సీపీ, వామపక్షాలు అవాస్తవాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి విమర్శించారు. శుక్రవారం తన నివాసంలో బీజేపీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ 2018లో కేంద్ర ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల నిర్మాణాల ప్రతిపాదనను తీసుకువచ్చిందన్నారు. అందులో భాగంగానే ఏపీకి 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేసిందన్నారు. వీటి నిర్మాణానికి 2019లో రూ.8,840 కోట్లు మంజూరు చేసిందని, అయితే అప్పటి వైసీపీ ప్రభుత్వం రూ.1,550 కోట్లు మాత్రమే ఖర్చుచేసి మిగిలిన నిధులను దుర్వినియోగం చేసిందన్నారు.అంతేకాకుండా నాబార్డ్ సైతం మెడికల్ కళాశాలల నిర్మాణానికి 15 శాతం రుణాలు ఇచ్చిందన్నారు. వీటిని సైతం ఆ పార్టీ నాయకులు స్వాహా చేశారన్నారు. గతంలో మెడికల్ కళాశాల పేరిట నిధులను దుర్వినియోగం చేసి,ప్రస్తుతం పిపిపి విధానంపై వైఎస్ఆర్సిపి నేతలు విమర్శలు చేస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. దీనికితోడు వైకాపాకు వామపక్ష నాయకులు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. దేశ,రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే వామపక్ష పార్టీల విధానమన్నారు. దేశంలో త్వరలో ఆ పార్టీలు కనుమరగవడం ఖాయమన్నారు. పిపిపి విధానం అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ అని ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా 70 శాతం,రాష్ట్ర ప్రభుత్వం వాటా 30 శాతం ఉంటుందన్నారు.వచ్చే ఏడాది అనగా 2026 నాటికి మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తిచేసి తరగతులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ మదనపల్లి మెడికల్ కళాశాలపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కళాశాలను త్వరగా పూర్తి చేయాలని పట్టుదలతో ఉన్నారన్నారు, కళాశాల నిర్మాణం పూర్తయిన వెంటనే 150 ఎంబిబిఎస్ సీట్లు మరియు 25 పీజీ మెడికల్ సీట్లు విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయన్నారు. అదేవిధంగా 625 బెడ్లు రోగులకు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఓపిడి, రోగులకు మందులు పూర్తిగా ఉచితమన్నారు. కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తుందని,ఇందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూర్తి సహాయ,సహకారాలు అందిస్తోందని స్పష్టం చేశారు. కావున ఇప్పటికైనా వైసిపి నాయకులు అసత్య ఆరోపణలు మాని, అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి,బర్నేపల్లి రవికుమార్, అజ్మతుల్లా ఖాన్,జేకే వర్మ,పూల నాగరాజు,పిల్లస్వామి నాయక్,మఠం కిరణ్ కుమార్,శ్రీకాంత్ మరియు బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చల్లపల్లి నరసింహారెడ్డి

# విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసి తీర్చిదిద్దడమే నారాయణ ధ్యేయం

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

విద్యార్థుల నైపుణ్యతను గుర్తించి ఆయా రంగాలలో వారిని తీర్చిదిద్దడమే నారాయణ విద్యాసంస్థల లక్ష్యమని ప్రొద్దుటూరు డివిజన్ ఏజీఎం శివ వీరన్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక రాయల్ కౌంటీ రిసార్ట్ నందు నారాయణ విద్యాసంస్థల వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కడప జోనల్ 2 లోని నారాయణ విద్యాసంస్థల విద్యార్థులతో మాస్టర్ ఒరేటర్ సీజన్ 6 ఫైనల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల లోని ఒకటి నుండి ఐదో తరగతి వరకు విద్యార్థుల నైపుణ్యతను గుర్తించి ఆయా రంగాలలో తీర్చిదిద్దే క్రమంలో మాస్టర్ ఒరేటర్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదు పట్టణాల నుండి నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారన్నారు. చదువుతోపాటు విద్యార్థి నైపుణ్యత మేరకు ఆయా కార్యక్రమాలను చేపట్టి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నామన్నారు. ప్రముఖ చైల్డ్ సైకాలజిస్ట్ రుక్సానా మాట్లాడుతూ ప్రస్తుతం వున్న ఆధునిక సాంకేతికతను అనుసరించి విద్యార్థులు అన్ని బాషాలు నేర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయులు వారి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటారని, ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తప్పనిసరిగా ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని వివరించారు. విద్యార్థులకు క్రమశిక్షణ, సమయ పాలన ఉపాధ్యాయులు తొలిగా నేర్పాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ తల్లి ప్రథమ గురువు అని, ఆమె తన చిన్నారులకు పాఠశాలకు రాకముందే మనకు చాలా విషయాలు నేర్పుతుందన్నారు. విద్యార్థుల అభివృద్ధికి తల్లి పాత్ర కీలకమని తెలిపారు. అదే విధంగా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి మాట్లాడుతూ 1 నుండి 5వ తరగతి చిన్నారులలోని సృజనాత్మకత, నైపుణ్యం వెలికితీసే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామమన్నారు. స్పీకర్ అంటే వారికి తెలిసిన విషయాన్ని తెలపడమని, ఆరేటర్ అంటే పరిస్థితులకు తగిన విధంగా మాట్లాడటమని, స్పీకర్‌లను ఎలాగైనా తయారు చేయవచ్చు కానీ ఆరేటర్ లను తయారు చేయడం కష్టతరమని వివరించారు. చిన్నారులను అన్ని రంగాలలో రాణించేలా ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు పారిశుధ్యం పై చిన్ననాటి నుండే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం నారాయణ విద్యాసంస్థల ఆర్ అండ్ డిహెచ్ భారతి మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల తరపున ప్రొద్దుటూరు 6 బ్రాంచ్ ల నుండి మాస్టర్ ఒరేటర్ సీజన్ 6 జిల్లా స్థాయి ఫైనల్ కార్యక్రమం నిర్వహించామన్నారు. కడప జోన్ 2 నుంచి బ్రాంచ్ లెవల్ పూర్తి అయిన 84 మంది విద్యార్థులు జోనల్ లెవల్ కు వచ్చారని తెలిపారు. విద్యార్థులలో వున్న ప్రత్యేక నైపుణ్యాన్ని తెలుసుకునేలా ఈ కార్యక్రమం. ప్రతి విద్యార్థిని అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే కార్యక్రమం లక్ష్యం అని వివరించారు. 26 నుండి ఎస్ ఎల్ సి జరగనుందని తెలిపారు. విద్యార్థికి ఇష్ట వున్న రంగంలో వారిని తీర్చిదిద్దడమే నారాయణ విద్యాసంస్థల లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, కడప జోన్ 2 ప్రిన్సిపాల్స్, కో ఆర్డినేటర్లు స్టాఫ్ స్కిల్స్ ఆర్డి సంతోష్, నారాయణ విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు.

**చిట్వేలి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:**



స్థానిక పాత చిట్వేలి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు అర్చకులు మృత్యుంజయ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సంతరించుకుని అమ్మవారి ప్రత్యేక అలంకారాన్ని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని, పూజలు నిర్వహించారు. రాహుకాల పూజలు, సామూహిక కుంకుమార్చన,అర్చనలు నిర్వహించారు. భక్తులకు ఆలయ పెద్దలు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు.

## శ్రీ భవానీ శంకరునికి ప్రత్యేక అలంకారం

**చిట్వేలి, అక్టోబర్ 24, ప్రభాతవార్త:**



చిట్వేలి మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ భవాని శంకరుని ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడవరోజు ప్రదోషకాల పూజలతో పాటు, స్వామివారిని కందులతో అర్చకులు అరవింద్ శర్మ అలంకరించారు. గ్రామస్తులతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక మాసం ముగింపు వరకు ప్రతిరోజు స్వామి వారికి ప్రత్యేక అలంకారం ఉంటుందని ఆలయ పెద్దలు తెలిపారు.

## రైతు విభాగం కార్యదర్శిగా పంగా చెన్న కృష్ణారెడ్డి

**బద్వేల్ అర్బన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త :**



బద్వేలు పట్టణంలోని మైదుకూరు రోడ్డులో నివాసముండే పంగా చెన్న కృష్ణారెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో వారి సేవలను గుర్తించి వారికి వైఎస్ఆర్సిపి కడప జిల్లా రైతు విభాగం కార్యదర్శిగా నియమించడం పట్ల పంగా చెన్న కృష్ణారెడ్డి శుక్రవారం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి వారికి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా పంగా చెన్న కృష్ణారెడ్డి మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా వైఎస్సార్సీపీ పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి తాము చేసిన సేవలను గుర్తించి తమకు కడప జిల్లా రైతు విభాగం కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ఇందుకు సహకరించిన ఎమ్మెల్సీ డి,సీ గోవిందరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి తోపాటు పలువురు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకోవడం జరిగిందన్నారు,ఈ పదవి తమకు రావడం సంతోష్కరమని రాబోవు రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రైతులు సమస్యల పట్లతమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు తెలిపారు, అనంతరం ఎమ్మెల్సీ డీ,సీ గోవిందరెడ్డి ఆదితారెడ్డి పంగా చెన్న కృష్ణారెడ్డికి అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మున్సిపల్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి గాజులపల్లె కేశవరెడ్డి, ఎంఆర్ఎఫ్ టైర్స్ డీలర్ రమణా రెడ్డి, గుర్రంపాటి కృష్ణారెడ్డి, కాంట్రాక్టర్ సుబ్బారెడ్డి పలువురు పాల్గొన్నారు.





## ప్రజలకు మెరుగైన వ్యక్తి సేవలు అందించండి



**బద్వేలు అర్బన్, అక్టోబర్ 24, ప్రభాత వార్త :**

ప్రజలకు సకాలంలో మెరుగైన విద్యుత్ సేవలు అందించి, విద్యుత్ బకాయిలపై సిబ్బంది దృష్టిసారించాలని విద్యుత్ శాఖ జనరల్ మేనేజర్ సురేంద్ర బాబు అన్నారు. శుక్రవారం బద్వేలు విద్యుత్ కార్యాలయాన్ని అయన తనికీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించేలా చూడాలని, చెల్లించని యెడల విద్యుత్ సరఫరా నిలిపివేయాలన్నారు. సంస్థ స్థితిగతుల గురించి సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. వినియోగదారులకు సకాలంలో విద్యుత్ సేవలు అందించాలని ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్నా సిబ్బంది తక్షణమే స్పందించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు మల్లికార్జునరావు, లక్ష్మీపతి, కుళాయప్ప శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు జాగ్రత్తలు సూచించడం మున్సిపల్ కమిషనర్



**బద్వేలు అర్బన్ ,అక్టోబర్ 24, ప్రభాతవార్త**

ప్రభుత్వ మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు 24వ తేదీ నుండి 29 వ తేదీ వరకు కడప జిల్లాలో భారీ వర్షాల వస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించిందని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ కారణంగా బద్వేల్ పురపాలక సంఘంలోని ప్రజలందరూ మరో నాలుగు రోజులు వర్షాలు వున్న కారణంగా అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని శుక్రవారం ఆయన పలువురికి సూచించారు. అంతేగాక పాతబడిన భవనాలు, మట్టి మిద్దెలు మరియు ప్రమాదకరమైన నిర్మాణాలలో నివసించే వారందరూ కూడా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని కోరారు. సిబ్బంది అందరూ విధులలో అప్రమత్తంగా ఉండాలని, సెలవులు ఇచ్చిన సిబ్బందికి సెలవులు రద్దు చేయడమైనదనీ తెలియజేశారు

## మత్తు పదార్థాలకు దూరంగా మెలగాలి

**వేంపల్లె అక్టోబర్ 24:(ప్రభాత వార్త)**

యువత మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు దూరంగా మెలగాలని ట్రిపుల్ ఐటీ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ జె.దీప్తి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగంపై కలిగే అనర్థాలను డిజిటల్ లిటరసీ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థి వాలంటీర్లు ప్రభుత్వ కార్యాలయాల్లో పిచ్చి మొక్కలు, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు గోవర్ధన్, తిరుపతి రెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.



## ఎన్‌హెచ్ 67 బైపాస్ రోడ్డు నాణ్యత లోపం

**మైదుకూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త:**



నెల్లూరు బళ్లారి జాతీయ రహదారి ఎన్ హెచ్ 67 మైదుకూరు బద్వేల్ బైపాస్ రోడ్డు బంగాళాఖాతం వాయుగుండంతో వర్షాలు పడుతున్నందున ప్రొద్దుటూరు రోడ్డు కేసీ కెనాల్ బంగ్లా దగ్గర్లో కెసి కెనాల్ పై నిర్మించిన బ్రిడ్జి ప్రక్కన రహదారికి తోలిన గ్రావెల్ నాణ్యత లోపంతో నెర్రలు చీలి కుంగి పోతున్న రహదారి ప్రొద్దుటూరు నుండి చాపాడు మండలం విశ్వనాధపురం వద్ద నుంచి ప్రారంభమయ్యే బైపాస్ రోడ్డు నాణ్యత లోపంతో కృంగిపోతున్న దృశ్యం వాహనదారుల్లో భయాందోళనలు చెందారు. పూర్తిగా ప్రారంభమైన కొద్ది రోజులకే ఇలా జరగడంతో ప్రజలు అనేక విధాలుగా మాట్లాడుకుంటున్నారు. కేంద్రం నిధులతో జరిగిన పనులు ఎంతో నాణ్యతగా ఉంటాయి అని ప్రజల్లో నమ్మకాలు ఉన్న వాటిని పరిశీలించాల్సిన అధికారులు లోతుగా రహదారి నిర్మాణం పైన చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి సంఘటనలు జరగకుండా నాణ్యత లోపాలు పకడ్బందీగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొద్దిపాటి వర్షానికే రహదారి కుంగిన విషయాన్ని ప్రజలు చర్చించు కుంటున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటివి జరగకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వాహనదారులు ప్రజలు కోరుకుంటున్నారు. నాణ్యత లోపాలను పరిశీలించి చర్యలు చేపట్టక పోతే ప్రాణం నష్టం జరిగే అవకాశం ఉంది. అధిక లోడుతో వాహనాలు వెళితే ఎంతో ప్రమాదం కూడా జరగవచ్చు అని వాహనదారులు వాపోయారు. రహదారి పైన వాహనదారులకు సూచిక బోర్డు అక్కడే ఉండడంతో బోర్డు కూడా ఒరిగిన దృశ్యం కనిపిస్తుంది.

## విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక

**లకిరెడ్డిపల్లి; అక్టోబర్ 24, ప్రభాతవార్త**



లక్కిరెడ్డిపల్లి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు బేస్బాల్ క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రమేష్ పిడి సోమశేఖర నాయకు తెలిపారు సందర్భంగా ఈనెల 8వ తేదీన జిల్లాస్థాయి లో పోరుమామిళ్ల లో జరిగిన బేస్ బాల్ క్రీడల్లో అరవింద్ ఓం ప్రసన్నలు విజేతలుగా నిలిచారు ఈ రూ నవంబర్ 8 9 తేదీలలో రైల్వే కోడూరులో జరగబోవు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని వారు తెలిపారు అలాగే రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడల్లో డి చందన అండర్ 17 విజయం సాధించి ప్రకాశం జిల్లాలో జరగబోవు రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడల్లో పాల్గొంటారని వారు తెలిపారు మీరు ఎంపిక పట్ల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి




**బద్వేలు ,అక్టోబర్ 24, ప్రభాతవార్త**

ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో వస్తున్న పలు వ్యాధుల పట్ల ప్రజలందరూ ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని శ్రీ విజయముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ఎస్ యూనిట్ 1 సమన్వయకర్త దొరస్వామి నాయక్ తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని కళాశాల జాతీయ సేవా పథకం 1వ యూనిట్ తరపున దత్తత గ్రామమైన చిన్నకేశంపల్లెలో శుక్రవారం స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేశారు. మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 సమన్వయకర్త డా. యమ్. దొరస్వామినాయక్,50 మంది వాలంటీర్లతో గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సచివాలయం సిబ్బందితో కలసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. పెంచలయ్య మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ తరపున ఏర్పాటు చేసిన కార్యక్రమాలు సమాజానికి చాలా ఉపయోగపడుతున్నాయని, ఈ రోజు ఏర్పాటు చేసిన కార్యక్రమము ముఖ్యమైందని చెప్పారు. అదే విధంగా వర్షాకాలంలో అంటువ్యాదులు ఎక్కువగా వస్తాయని తగిన జాగ్రత్తలు తాసుకోవాలని చెప్పారు. వ్యాదుల భారీ నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి



**బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 24 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్)వాలంటీర్ల ఆధ్వర్యంలో కళాశాల కరస్పాండెంట్ డా. డి.ఎల్ రవీంద్రారెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ కే వల్లి నిర్వహణలో ఎన్ఎస్ఎస్ ఆచార్య ఎన్ వెంకట్రాంరెడ్డి,డాక్టర్ రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గురుస్వప్న ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపును నిర్వహించడం జరిగింది అందులో భాగంగా శుక్రవారం విద్యార్థులకు కెరియర్ గైడెన్సి అంశాల పట్ల సచివాలయ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు నాగలక్ష్మి శ్రీజరాణి ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు కెరియర్ గైడెన్సీ అంశాలను వివరించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీజరాని,నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు మహిళలు సమాజంలో పలు అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెడు ప్రభావాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఏదైనా సమస్య వస్తే స్థానికంగా ఉన్నటువంటి అధికారులకు తెలియచెప్పాలని శ్రీ శక్తి యాప్ ప్రతి మహిళ ఉపయోగించుకోవాలి అని మహిళ రక్షణ కోసం 181 నంబర్ ను చిన్నపిల్లల రక్షణ కొరకు 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించిన వెంటనే సంబంధిత అధికారులు మీకు రక్షణ కలిగిస్తారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉష,బాల సుబ్బయ్య,వీర లక్ష్మి,శారద, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## ప్రజలు అప్రమత్తంగా మెలగండి

**ముద్దనూరు, అక్టోబర్ 24, ప్రభాతవార్త:**

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయావరణలో శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారిని రాజ్యలక్ష్మి మండల పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించి గ్రామాలలో జరిగే సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి ఇంటి పన్నులు నోటీసులు అందజేసి ఇంటి పన్ను చెల్లించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం తిమ్మాపురం గ్రామంలో పర్యటించి పరిసరాల పరిశుభ్రత పై పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను సేకరించే విధానంపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యక్తిగత దూషణలు చేయడం తగదు

### టిడిపి మాజీ ఇంచార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి

**ప్రొద్దుటూరు అక్టోబర్ 24 ప్రభాతవార్త**



తనపై వ్యక్తిగత దూషణలు అనుచ్చ వ్యాఖ్యలు చేయడం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి తగదని అలాంటి అనుచిత వ్యాఖ్యలను తాను కూడా చేయగలరని కానీ తనకు సంస్కారం ఉందని ప్రొద్దుటూరు టిడిపి మాజీ ఇంచార్జి డాక్టర్ జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహర్షి విద్యా మందిర్, డిఎ డబ్ల్యు కళాశాల కు సంబంధించిన భూ వివాదాలపై హైకోర్టులో పిల్ వేస్తానన్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లును ఎప్పుడు వేస్తావని ప్రశ్నిస్తే దానికి సరైన సమాధానం చెప్పకుండా తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ప్రొద్దుటూరు ప్రజల సంక్షేమం వారి అభివృద్ధి కోసం నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు తనను మాజీ ఎమ్మెల్యే రాచమల్లు వ్యక్తిగత దూషణలు చేసినంత మాత్రాన పూచిక పుల్ల కూడా నష్టం జరగదని తెలిపారు. రాజకీయాలలో మర్యాద అనేది పిచ్చి పుచ్చుకుంటే బాగుంటుందని మరోసారి తనను మాట్లాడితే తాను కూడా అనేక పేర్లతో ఉచ్చరించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. తల్లిదండ్రులు గురువులు పార్టీ నేతలు చంద్రబాబు నారా లోకేష్ లు తనకు సంస్కారం నేర్పారని వివరించారు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఓటమి నుంచి ఇంకా వాస్తవాలు నేర్చుకోవాల్సి ఉందన్నారు. స్కూల్ పై పిల్ వేస్తానన్న రాజ్యమల్లు ఎందుకు నోరు మెదపడం లేదని ఎప్పుడు పిల్ వేస్తాడు స్పష్టం చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా సార్లు అడిగిన మహర్షి స్కూలు, డిఏడబ్ల్యూ కళాశాల పై నోరు విప్పాలని తెలిపారు డిఏ డబ్ల్యు కాలేజీలో రాకమల్లు చేసిన అవినీతికి ఆధారాలైన పత్రాలతో వచ్చే పత్రిక సమావేశంలో వెల్లడిస్తున్నట్లు ఆయన తెలిపారు. పోలీసులపై నిరాధారమైన ఆరోపణలు చేసి చీకటి వ్యాపారాలను నడుపుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. నిజాయితీ గల పోలీసు అధికారులు జిల్లా ఎస్పీ డిఎస్పిల దృష్టికి అసాంఘిక కార్యక్రమాల గురించి తీసుకెళ్లాలని సూచించారు. అప్పటికి కూడా స్పందించకపోతే మాట్లాడలే తప్ప గంజాయిని తీసుకొచ్చి నా టేబుల్ పై పెడతా అంటూ ప్రచార అర్బాటాలు తగదన్నారు. గతంలో భారతదేశం ఆరోపణలు నిజం కావడం వల్లే ప్రజలు నిన్ను ఓడించాలని ఎద్దేవా చేశారు ఇలాగే కొనసాగితే రాబోయే ఎన్నికల్లో రాక్షసులకు డిపాజిట్లు కూడా దక్కవని ఆయన జోష్యం చెప్పారు.

## గురుకుల పాఠశాల ఎమ్మెల్యే తనిఖీ



**బద్వేలు అర్బన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె ఉన్న బాలికల గురుకుల పాఠశాలను గౌరవ బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థినులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించి అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేయడం జరిగింది. విద్యార్థినులతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయా, భోజనం బాగా పెడుతున్నారా, బోధనలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. బాగా చదువుకొని మన నియోజక వర్గానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులకు సూచించడం జరిగింది.విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించడం తో పాటు,నాణ్యమైన విద్యను కూడా అందించాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, గోపవరం ఎంపిటిసి సరస్వతి, సర్పంచ్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బ్యాట్మెంటన్ పోటీలకు డిపిఎస్ విద్యార్థిని

**మదనపల్లి క్రైమ్ అక్టోబర్ 24 ప్రభాతవార్త.**



రాష్ట్ర స్థాయి బ్యాట్మెంటన్ పోటీలకు ఢిల్లీ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని శరణ్య ఎంపికైనట్లు స్కూల్ చైర్ పర్సన్లు అమృత, శ్రీదేవిలు తెలిపారు. గురువారం శ్రీకాళహస్తిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్17 బాలికల బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించి రాష్ట్రస్థాయి జట్టును ఎంపిక చేశారు. ఈ పోటీలలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన క్రీడాకారిణి పి.శరణ్య అద్భుత ప్రతిభను కనబరిచి రెండవ స్థానం దక్కించుకుంది. ఈ విజయంతో శరణ్య రాష్ట్రాస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. నవంబర్లో జరిగే రాష్ట్రస్థాయి బ్యాట్మెంటన్ పోటీల్లో శరణ్య పాల్గొనడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి శరణ్యను అమృత, శ్రీదేవి, ప్రిన్సిపల్ షహనాజ్ ఖాన్, పిఈటిలు మహమ్మద్ అలీ, భాను ప్రకాష్, రవి, జతీష్, శబ్నంలు అభినందించారు.

## బాలికలు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలి




**తంబళ్లపల్లె అక్టోబర్ 24 ప్రభాతవార్త :**

నేటి ఆధునిక సమాజంలో బాలికలు విద్యతో పాటు క్రీడలు అన్ని రంగాలలో రాణించాలని అంగన్వాడి సూపర్వైజర్లు రమణమ్మ, చంద్రకాంత సూచించారు. శుక్రవారం తంబళ్లపల్లె జడ్పీ హైస్కూల్, కస్తూరిబా బాలికల పాఠశాలలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు చదువు పట్ల శ్రద్ధ చూపించాలని, బాల్య వివాహాలతో జరిగే అనర్థాలు, బాలికల సంరక్షణ కోసం టోల్ ఫ్రీ నెంబర్ లు1098, 100,181 గురించి,జెండర్ ఈక్విటేషన్ గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బాలికలకు విద్య,వ్యాసరచన, స్పీచ్ పోటీలు నిర్వహించి హెడ్ మాస్టర్ చేత బహుమతులు అందజేశారు.

## ఉమ్మడి చిత్తూరు జిల్లా హ్యాండ్ బాల్ అండర్14, అండర్ 17 బాలబాలికల జట్ల ఎంపిక

**మదనపల్లి అక్టోబర్ 24 ప్రభాతవార్త**

మదనపల్లి బీటీ కళాశాల మైదానంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా హ్యాండ్ బాల్ జట్ల ఎంపిక జరిగింది. జిల్లా నలుమూలల నుండి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎన్నుకోవడం జరిగింది. అన్నమయ్య జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగరాజు, ఝాన్సీ రాణి తెలిపారు. ఎంపికైన జట్టు గుంటూరులో బాలికల ఛాంపియన్షిప్, ఎన్టీఆర్ జిల్లాలో బాలుర ఛాంపియన్షిప్ లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యులు, శివ, సంధ్య, ప్రసాద్ , నరేష్ బాబు, దిలీప్, వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్, కిరణ్, రెడ్డి వర ప్రసాద్, మహేంద్ర, బాలాజీ ఇతర వ్యాయామ ఉపాద్యాయులు పాల్గొన్నారు

